## 26న కొమరోలు ప్రజా దర్బార్ నిర్వహణ



**కొమరోలు పెన్ పవర్ మార్చి 25 :** గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 26వ తేదీ ఉదయం 10:30 గంటలకు కొమరోలు మండల పరిషత్ సమావేశ హాలులో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లుగా కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు. మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ, మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనింపజేయాలనే సంకల్పంతో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారని ఆయన తెలిపారు. కావున ప్రజా దర్బార్ నిర్వహించే కార్యక్రమం వివరాలను , ప్రజా దర్బార్ లక్ష్యాలను, శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సంకల్పాన్ని ,ఆశయాలను ప్రజలకు వివరించి అధిక సంఖ్యలో ప్రజలు ప్రజా దర్బార్ కార్యక్రమానికి హాజరయ్యే విధంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో కార్యదర్శులు విస్తృత ప్రచారం చేయాలని ఆయన కోరారు .ప్రజా దర్బార్ కార్యక్రమానికి గ్రామ సచివాలయాల కార్యదర్శులు, వీఆర్వోలతోపాటు అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. అంతేగాక ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో ప్రజా దర్బార్‌లో అందించి వాటి పరిష్కారానికి తమ వంతు సహకారం అందించాలని ఎంపీడీవో మస్తాన్ వలి కోరారు.

### కొమరోలు పట్టణంలో ఆక్రమణలకు గురవుతున్న

## ఆర్ అండ్ బి రోడ్డు మార్జిన్లు

- ఇబ్బందులు పడుతున్న చిరు వ్యాపారులు, పాదచారులు
- ద్విచక్ర వాహనాలకు జరిమానాలు విధిస్తున్న పోలీసులు
- ప్రమాదాలను తలుచుకుంటూ భయాందోళన చెందుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు
- కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన ఎంపిటిసిలు



**కొమరోలు పెన్ పవర్ మార్చి 25 :** కొమరోలు పట్టణంలో గల ఆర్ అండ్ బి రోడ్డు మార్జిన్లు పూర్తిగా మూసుకుపోయాయని ,రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార సంస్థలు, గృహ యజమానులు రోడ్డు మార్జిన్ లను పూర్తిగా ఆక్రమించుకోవడంతో మార్జిన్లు లేకుండా పోయాయని, దీనితో ద్విచక్ర వాహనాలను రోడ్డు అంచుల్లో నిలుపుకుంటున్న వాహనదారులను పోలీసులు మందలిస్తూ జరిమానాలు విధిస్తున్నారని వారు తెలిపారు. తాము గత మూడు సంవత్సరాలుగా ఇదే సమస్యపై మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో చర్చిస్తున్నప్పటికీ ఆర్ అండ్ బి శాఖ, పంచాయతీరాజ్ శాఖ లో ఎలాంటి స్పందన కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మార్జిన్లు ఆక్రమణ గురి కావడంతో రోడ్ల మార్జిన్ లపై ఆధారపడి వ్యాపారాలు సాగించుకునే చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ జీవనోపాధి కోల్పోతున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖ పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖ సమన్వయంగా కృషిచేసి ఆర్ అండ్ బి స్థలాలను సర్వే చేసి మార్కింగ్ వేసి ఆక్రమణలను తొలగించాలని వారు కోరారు. గత దశాబ్ద కాల క్రితం ఇలాగే రోడ్డు మార్జిన్లు ఆక్రమణలకు గురైన సందర్భంగా అప్పటి ఆర్ అండ్ శాఖ అధికారులు ,పంచాయతీరాజ్ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు పోలీసుల సహకారంతో రోడ్డు ఆక్రమణలను పూర్తిగా తొలగించి ప్రజలకు సౌకర్యాలు కల్పించారని గుర్తు చేశారు. రోడ్డు మార్జిన్లు పూర్తిగా ఆక్రమణ గురి కావడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,అంతేగాక వస్తువుల కొనుగోలు కొరకు వచ్చిన ప్రజలు తమ ద్విచక్ర వాహనాలను దుకాణాల ముందు రోడ్ల అంచుల్లో పార్కింగ్ చేస్తున్నందువల్ల పోలీసులు వారిని మందలిస్తూ జరిమానాల విధిస్తున్నారని వారు పేర్కొన్నారు .విద్యార్థులు ప్రమాదాలను తలుచుకుంటూ రోడ్ల అంచులపై అతి కష్టంపై రాకపోకలు సాగించవలసి వస్తున్నదని, దీనితో వారి తల్లిదండ్రులు కూడా తీవ్రభయాందోళనలు వ్యక్తం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. కావున ఆర్ అండ్ బి శాఖ, పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖ సమన్వయంగా పనిచేసి, పోలీసు వారి సహకారంతో రోడ్డు మార్జిన్ ల ఆక్రమణలను తొలగించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కొమరోలు ఎంపీటీసీలు షేక్ సుభాని షేక్ మౌలాలి మంగళవారం జరిగిన కొమరోలు మండల పరిషత్ సమస్య సర్వసభ్య సమావేశంలో వివరించారు. అందుకు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి మాట్లాడుతూ మూడు శాఖల అధికారులు సమన్వయంగా పనిచేసి, ఆక్రమణలు తొలగించేందుకు పోలీసు సహకారం కూడా తీసుకోవాలని అవసరమైతే సదరు విషయాన్ని జిల్లా కలెక్టర్కు నివేదిక సమర్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

### మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్




**పొదిలి, పెన్ పవర్, మార్చి 25 :** రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు మంగళవారం నాడు మండలంలోని సూదన గుంట, తుమ్మగుంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జైను, లాబ్దిన్ ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి రైతులకు వ్యవసాయకంగా అవసరమైన సలహాలు సూచనలు అందించారు అలాగే రైతులు వేసవికాలంలో చేపట్టవలసిన వ్యవసాయ పనుల గురించి చర్చించారు. రైతులు భూసార పరీక్షలకు సిద్ధంగా ఉండాలని, భూమిలో ఎక్కువగా సేంద్రియ ఎరువులు వేయడం ఎంతో శ్రేయస్కరమని చెప్పారు భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయన ఎరువులను రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు. భూసారం పెంపొందించుకునేందుకు ఎక్కువగా పచ్చి రొట్టె ఎరువులు ఉపయోగించాలని ఆయన చెప్పారు కందుల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, కందుల మద్దతు ధరకు మాత్రమే రైతులు విక్రయించుకోవాలని వ్యవసాయాధికారి జైను లాబ్దిన్ కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## డాక్టర్ గీతకు అభినందనల వెల్లువ



**పొదిలి, పెన్ పవర్, మార్చి 25 :** పొదిలిలోని ప్రముఖ డాక్టర్, మాజీ పొదిలి పంచాయతీ సర్పంచ్, మాజీ ఆహార సలహా సంఘం సభ్యులు డాక్టర్ స్వర్ణ గీతకు పలువురు అభినందించారు. డాక్టర్ గీత రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం పలువురు ఆమెను కలసి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. డాక్టర్ గీతను కలసి అభినందించిన వారిలో సీనియర్ బిజెపి నాయకులు మాగులూరి రామయ్య, మండల బిజెపి అధ్యక్షులు దోర్నాల రమణారెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్ భాష, షేక్ రఫీ, ఎస్ మహబూబ్ బాషా, పొదిలి శిరిడి సాయిబాబా సేవా సంఘం కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



## మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవద్దు

- పెద్దగోగులపల్లిలో కందులు కొనుగోలు కేంద్రం - మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 25 :** కందులు మద్దతు ధర క్వింటకి 7550 రూపాయలు, పప్పు శనగ ధర క్వింటా 5640గా ప్రభుత్వం వారు మద్దతు ధర ప్రకటించడం జరిగిందని రైతులు ఎవరు దళారులను నమ్మి మద్దతు ధర కంటే తక్కువ అమ్ముకోవద్దని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని చింతపూడి, పెదరాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతము కంది పంటకు మద్దతు ధర 7550 రూపాయలు మరియు పప్పు శనగ క్వింటాకు 5460 ప్రకటించడం జరిగిందని తెలిపారు. రైతులు ఎవరు దళారులకు మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవద్దని తెలియజేశారు.

పెద్ద గోగులపల్లి గ్రామంలోని రైతు సేవ కేంద్రం నందు కందులు కొనుగోలు సెంటర్ ఓపెన్ చేసినట్లు తెలియజేశారు కందులను పిఏసిస్ వారి ఆధ్వర్యంలో ఏపీ మార్క్ఫెడ్ వారు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కందులు కొనుగోలు చేసిన వెంటనే నాలుగు రోజుల లోపల మీ అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. కందులు, పప్పు శనగ మద్దతు ధరకు అమ్ముకోవాలంటే తప్పనిసరిగా పంట నమోదు అయి ఉండవలెనని, పంట నమోదు అయినటువంటి రైతులు రైతు సేవా కేంద్రం నందు మద్దతు ధరకు అమ్ముకొనుటకు సీఎం యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. అలాగే పొలం ఉన్నటువంటి ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన కలుగు ప్రయోజనాలను గురించి రైతులకు వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు చివరి తేదీ మార్చి 31వ తేదీలోపు రైతులందరూ రైతు సేవ కేంద్రం లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకుడు ఎం రవి రాజశేఖర్, అఖిల్ బాబు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆది గురువు లాలాజీ మహారాజ్

### సేకరణ చేరెడ్డి విజయభాస్కర్ రెడ్డి




**రాయలసీమ కోఆర్డినేటర్ పెన్ పవర్, మార్చ్ 25 :** మన గురుపరంపరలోని నలుగురు మాస్టర్లలో ఆదిగురువులు లాలాజీ గారు తప్ప మిగిలినవారందరూ - బాబూజీ, చారీజీ, దాజీ - ఈ ఆశ్రమాన్ని చాలా సార్లు సందర్శించిన వారే. సత్సంగాలు నిర్వహించి, ప్రసంగాలిచ్చి అనేకమంది జీవితాలను ఉద్ధరించడం కొనసాగుతూనే ఉంది. అంతే కాదు, పూజ్య చారీజీని బాబూజీ వారసునిగా డిశంబరు 1983 లో ప్రకటించినది కూడా ఈ ఆశ్రమంలోనే. మరొక్క గొప్ప సంఘటన, హైదరాబాదు శివార్లలో ఉన్న మన ఆశ్రమానికి "కాన్హాశాంతి వనం" అని పూజ్య చారీజీ నామకరణం చేసినది కూడా ఈ ఆశ్రమంలోనే. ఈ ఆశ్రమం ఎంతో మంది అభ్యాసులకు పుట్టినిల్లు. ఇక్కడ నుండి అనేక మంది అభ్యాసులు అంకితభావం గల వలంటీర్లుగానూ, మంచి అభ్యాసులుగానూ, భక్తులుగానూ, మాస్టారుకి ప్రేమికులుగానూ, తీర్చి దిద్దబడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది మన సంస్థకు వివిధ సామర్థ్యాలతో సేవాలనందిస్తున్నారు. ఈ ప్రక్రియ ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. మానవాళికి ఇంటింటా ప్రాణాహుతితో కూడిన ధ్యానాన్ని, సహజమార్గం ద్వారా అందించే ప్రయత్నంలో దోమలగూడా యోగాశ్రమం 57 సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. చారీజీ మన ఆశ్రమాలను కాంతి-కేంద్రాలనేవారు. ఈ కాంతి-కేంద్రం ఇంకా ఎంతో మందికి వెలుగును ప్రసరిస్తూ బాబూజీ దివ్యప్రణాళికలో అనంతంగా సేవలనందించుగాక. ఈ ఆశ్రమంలో ఈరోజున హైదరాబాదులోని ఈ ఆశ్రమంతో అనుబంధం ఉన్న అభ్యాసులందరూ కలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. బాబూజీ పట్ల కృతజ్ఞతా పూర్వకంగా ఉంటూ వారి స్మరణలో గడపడానికి ప్రయత్నిస్తున్నారు. అందరూ కలిసి ధ్యానం చేసుకుని, తమ-తమ అనుభవాలను పునర్జీవిస్తూ, సూక్ష్మ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించుకుని ఆనందంలో గడపాలనుకుంటున్నారు. అట్లే జరుగుగాక!



**చే రెడ్డి విజయభాస్కర్ రెడ్డి,**
**కన్హా శాంతి వనం హైదరాబాద్.**
**శ్రీరామచంద్ర మిషన్**

## ప్రాథమిక వైద్యశాలను సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ




**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 25 :** స్థానిక ప్రాథమిక వైద్యశాలను మంగళవారం డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుజన సందర్శించి రికార్డు ఫైళ్లను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ,గర్భిణీ స్త్రీలకు తగ సూచనలు సలహాలను ఇచ్చి వారిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, క్షయ రోగులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించి తగు సూచనలు ఇవ్వాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారులు రవికిరణ్, హుమేర, మల్లికార్జునరావు ప్రాథమిక వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి : సాంబశివరావు

**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 25 :** మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయవలసిందిగా కోరుతున్నాము అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు పిలుపునిచ్చారు .అనంతరం మండల హెడ్ క్వార్టర్ నందు తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుగునని కావున మండలం లోని అన్ని గ్రామాల నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమంను జయప్రదం చేయవలసిందిగా మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పోక్సో చట్టంపై ఉపాధ్యాయులకు అవగాహన

### నేరం చేసే ముందు ఒక క్షణం ఆలోచించాలి : ఎస్ఐ టి.కిషోర్ బాబు



**పామూరు,పెన్ పవర్, మార్చి25 :** పోక్సో చట్టంపై అందరూ అవగాహన కలిగివుండాలని, పిల్లలపై వేధింపులు క్షమించరాని నేరమని ఎస్.ఐ. టి. కిషోర్ బాబు వ్యాఖ్యానించారు. జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్. ఆదేశాలతో కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్, సర్కిల్ ఇన్స్పెక్టర్. భీమా నాయక్ సూచనల మేరకు మంగళవారం స్థానిక పభుత్వ ఉన్నత పాఠశాల ప్రధనోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో పోక్సో చట్టాలపై ప్రధానోపాధ్యాయులకు అవగాన కలిగించారు. పోక్సో చట్టం ప్రకారం లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని, ఉద్యోగాన్ని సైతం కోల్పోవాల్సి ఉంటుందని ఎస్.ఐ. టి. కిషోర్ బాబు తెలిపారు. 18ఏళ్ల లోపు వయసు గల పిల్లలపై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని, సెక్షన్ల వారీగా చట్టాల తీవ్రతను వివరించి అవగాహన కలిగించారు. నేరం చేయడం, నేరస్థులకు సహకరించడం కూడా శిక్షార్హమేనని, పాఠశాల స్థాయిలో నేరాల పట్ల అప్రమత్త అవసరమని, విద్యార్థులలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన కలిగించాలన్నారు. క్షణికానందం కోసం తప్పులు చేస్తే శిక్షలు తప్పవని, ఎవరైనా నేరం చేసేముందు ఒక్కక్షణం సంబంధిత చట్టాలను గుర్తుతెచ్చుకోవాలని ఎస్.ఐ. టి. కిషోర్ బాబు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గత 2024 - 25 సంవత్సరంనకు పన్ను బకాయి ఒకేసారి చెల్లింస్తే 50 శాతం వడ్డీ మాఫీ!!

### సదవకాశం సద్వినియోగం చేసుకుని నగర పంచాయతీకి సహకరించాలి : కమీషనర్ శ్రీనివాసరావు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 25 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు వున్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీ మాఫీ చేసి ఉన్నారు ఇంటి పన్నులు ,ఖాళీ స్థలం పన్నులు పాత బకాయిలతో కలిపి 2024 25 సంవత్సరం వరకు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారి ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నుల పై ఉన్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీని తగ్గించబడునని పట్టణ ప్రజలు ఈ సువర్ణ అవకాశమును సద్వినియోగం చేసుకొని మీ మీ ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించి 50% వడ్డీ మినహాయింపు పొందండని గిద్దలూరు నగరపంచాయతీ కమిషనర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ అవకాశం ఈ మార్చి నెల 31 వరకు మాత్రమే నన్నారు . పన్నులు చెల్లించే ప్రజల సౌకర్యార్థం ఆదివారము పండుగ సెలవు దినములలో కూడా ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు , నీటి పన్నులు కట్టించుకొను కౌంటర్ తెరిచి ఉంచుతామన్నారు , నగరపంచాయతీలోని పన్నుల బకాయిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవలసినదిగా కమీషనర్ శ్రీనివాసరావు ఆప్రకటనలో కోరారు ఇప్పటికే పన్నులు చెల్లించిన వారి ఇంటి పన్నుపై ఉన్న వడ్డీ లోని 50 శాతం మినహాయింపును వచ్చే ఆర్థిక సంవత్సరము ఇంటి పన్ను నుండి మినహాయింపు చేయబడునన్నారు. ఇప్పటికే పన్నులు చెల్లించిన వారు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని కమీషనర్ ఆ ప్రకటనలో తెలిపారు

## రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

### రోడ్డు మార్జిన్ లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 25 :** మండల పరిధిలోని కె.వి.నర్సయ్య జంక్షన్ దగ్గర నేషనల్ హైవే నుండి గుంతచెన్నంపల్లి వరకు ఆర్ అండ్ బి రోడ్డు కలదు. నేషనల్ హైవే నుండి శీలంవారిపల్లి వెళ్ళు రహదారి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు ప్రయాణికులు కోరుతున్నారు. ఈ రోడ్డు పరిధిలో శీలంవారిపల్లి, ఆనికాలపల్లి, నల్లమడుగుల గ్రామస్తులు అవసరాల నిమిత్తం ఈ రోడ్డుపై ప్రజలు ప్రయాణిస్తూ ఉంటారు. నేషనల్ హైవే నుండి శీలంవారిపల్లి వరకు రహదారిని కొంతమేర ఆర్ అండ్ బి అధికారులు ఇటీవల ప్యాచ్ వర్క్ చేసి గుంటలకు తారు వేశారు మిగతా కొంతమేర శీలంవారిపల్లి వెళ్ళు రహదారి ప్యాచ్ వర్క్ చేయనందున గుంతలు ఏర్పడి రహదారి అధ్వాన్యంగా ఉన్నందున రోడ్డు దెబ్బతిని గుంతలు ఏర్పడ్డాయి ఈ రోడ్డులో ప్రయాణించాలంటే గుంతలు ఉన్నందున వాహనదారులు ఇబ్బందులు పడుతూ అప్పుడప్పుడు ప్రమాదాలు జరుగుతున్నాయి పెద్ద వాహనాలు ఎదురుపడినప్పుడు రోడ్డుపై మార్జిన్ లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు తెలిపారు ఈ రోడ్డులో అనేక మలుపులు ఉన్నందున చాలా ఇబ్బంది పడుతున్నామని అలాగే రోడ్డు అక్కడక్కడ తారులేసి గుంతలు ఏర్పడడం వల్ల మార్జిన్ సరిగా లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నామని వాహనదారులు తెలిపారు ఈ రోడ్డు నుండి ఉప్పలపాడు సమీపంలోని పీర్ల మోట్ దర్గాకు భక్తులు అధికముగా రాకపోకలు సాగిస్తుంటారు రోడ్డు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి నేషనల్ హైవే నుండి శీలంవారిపల్లి వరకు తారులేసి గుంతలు ఏర్పడిన చోట ప్యాచ్ వర్క్ చేయాలని వాహనదారులు ప్రజలు కోరుతున్నారు.

## రంజాన్ సందర్భంగా పేదలకు అన్నదానం
## షేక్షావలి సేవా కార్యక్రమానికి పలువురి ప్రశంసలు





**పెద్ద దోర్నాల పెన్ పవర్ మార్చి 25 :** మండల కేంద్రంలోని రంజాన్ సందర్భంగా శ్రీశైలం వెళ్లే రహదారిలో గల సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం వద్ద వైయస్సార్సీపీ టిఎన్సియు, అధ్యక్షులు షేక్ షేక్షావలి ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం పురస్కరించుకుని పేదలైన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుండే షేక్షావలిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు, సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో
## విభిన్న మతాల మహిళల కోసం ఇఫ్తార్ ఆత్మీయ సమావేశం




**గిద్దలూరు,పెన్ పవర్ మార్చి 25 :** మతసామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, విభిన్న వర్గాల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించేందుకు జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో గిద్దలూరులో వివిధ మతాల మహిళల కోసం ప్రత్యేక ఇఫ్తార్ విందును మంగళవారం నాడు నిర్వహించారు. అన్ని మతాలకు చెందిన మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని మతసహిష్ణుతకు నిదర్శనంగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త జనాబ్ ఖదీర్ (ఎంపిజె సుప్రీం కౌన్సిల్ కన్వీనర్) మాట్లాడుతూ, "రమజాన్ ఉపవాస దీక్ష (రోజా) ప్రాముఖ్యతను, పవిత్ర ఖురాన్ విశిష్టతను వివరించారు. ఉపవాసం కేవలం భౌతిక నియంత్రణ మాత్రమే కాకుండా, ఆధ్యాత్మిక శుద్ధి, సహనశీలత, క్రమశిక్షణ, పేదల కష్టాలను అర్థం చేసుకోవడం, మానవత్వాన్ని పెంపొందించడం వంటి విలువలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు . పవిత్ర ఖురాన్ అవతరించిన నెల రమజాన్ నెల అని, ఈ గ్రంథం యావత్ ప్రపంచ మానవాళికి దైవం పంపిన మార్గ నిర్దేశనం అన్నారు.ఇస్లాం ధర్మం తొలి మానవుడు భూమి పై కాలు పెట్టినప్పుడే దైవం ద్వారా ఇవ్వబడ్డ జీవన విధానం అని, ఇదే అసలైన సనాతన ధర్మం అన్నారు.."ఇస్లాం గురించి వాస్తవాలను తెలుసుకోకముందే వదంతులు లేదా అపోహల ఆధారంగా నిర్ణయించుకోవడం తగదన్నారు. నిజమైన ఇస్లాం శాంతి, ప్రేమ, న్యాయం, మానవతా విలువలను ప్రోత్సహించే మతం. దీన్ని స్వయంగా అధ్యయనం చేసి అర్థం చేసుకోవడం ఎంతో అవసరం" అన్నారు. కార్యక్రమంలో విశ్వ భారతి స్కూల్ ప్రిన్సిపల్ ఆదిలక్ష్మి, డిజిఆర్ హాస్పిటల్ డాక్టర్ భార్య ప్రవల్లిక , ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఆదిలక్ష్మి మాట్లాడుతు "ఇలాంటి కార్యక్రమాలు మతాల మధ్య అవగాహన పెంపొందించి, సమాజంలో ఐక్యత, శాంతిని నిలబెట్టేందుకు సహాయపడతాయి" అని అభిప్రాయపడ్డారు, ఈ విధమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ మహిళా విభాగాయానికి ధన్యవాదాలు తెలిపారు. జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ 77 సం,,గా దేశవ్యాప్తంగా ఆరోగ్య, విద్య, సామాజిక సేవలు, మహిళా సాధికారత, పేదల సహాయం, యువత అభివృద్ధి వంటి అనేక రంగాల్లో సేవలందిస్తూ, సమాజంలో ప్రేమ, ఐక్యత, న్యాయాన్ని నెలకొల్పే దిశగా కృషి చేస్తోందని. విభిన్న వర్గాల మధ్య ఐక్యత కొరకు రాజ్యాంగ బద్ధంగా కృషి చేస్తున్న సంస్థ అన్నారు. ఈ కార్యక్రమం ముగింపులో మతసామరస్యాన్ని, శాంతిని, పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని గిద్దలూరు జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ మహిళా విభాగం బాధ్యులు, ఇఫ్తార్ ఆత్మీయ సమావేశం నిర్వాహకురాలు ముంతాజ్ బేగం షేక్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం నిర్వహించడంలో సహాయ పడిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం
## - శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 25 :** శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేసారు. గాయకురాలు దీప్తి అన్నమయ్య సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం






**దొనకొండ మార్చి 25 పెన్ పవర్ :** మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఉషా మురళి అధ్యక్షతన జరిగింది ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ నేను కొత్తగా వచ్చాను ఆరోగ్యపరంగా మండలంలో నా దృష్టికి వస్తే వెంటనే స్పందించి మా సిబ్బంది తగు చికిత్స అందిస్తారని ఆయన అన్నారు 28 రోజులు మండలంలోని అన్ని గ్రామాలలో 104 వైద్య సేవలు అందిస్తున్నారని అందులో అనేక వైద్య పరీక్షలతో సహ ఈసీజీ సౌకర్యం కూడా ఉందని ఆయన తెలిపారు దొనకొండ ఎంపీటీసీ 1 అమ్మాజీ అజయ్ మాట్లాడుతూ బెతెల్ పురములో డి బోర్లు చెడిపోయి తాగునీటి అవసరాలు తో చాలా ఇబ్బంది పడుతున్నామని వెంటనే మరమ్మతులు చేయించి నీళ్ల చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు ఉపాధి హామీ ఏవో దేవయ్య మాట్లాడుతూ వ్యవసాయ కూలీలందరూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండటంతో ఉపాధ్యాయ పనులు జరగడంలేదని అయితే ఈ మధ్యకాలంలో వ్యవసాయ పనులు ఆగిపోయి వస్తుండడంతో పనులు వేగవంతం చేస్తామని కూలీలు వలస వెళ్లకుండా ఉపాధి కల్పిస్తామని ఆయన అన్నారు బీసీ హాస్టల్ వార్డెన్ బి సురేష్ మాట్లాడుతూ గత సంవత్సరం మా హాస్టల్ లో నూటికి నూరు శాతం పదవ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులై అయ్యారని అలాగే ఈ సంవత్సరం కూడా 100% పాస్ అయ్యేలా టోటల్ ద్వారా మంచి విద్యను అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి జెడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు అన్ని శాఖల అధికారులు పాల్గొని వారి వారి శాఖల ద్వారా ప్రజలకు రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ సంపత్ కుమార్



**పుల్లల చెరువు, పెన్ పవర్, మార్చి 25 :** జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు పుల్లల చెరువు ఎస్ఐ సంపత్ కుమార్ రౌడీషీటర్లకు, నేరచరిత్రగలవారికి, చెడునడవడిక కలిగిన వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలని, ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షింది లేదని ఎస్సై తెలిపారు.ఎక్కడైన చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని ఎస్సై సంపత్ కుమార్ హెచ్చరించారు. పోలీస్ శాఖ ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజాశాంతికి భంగం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు. ఎవరైనా సత్ప్రవర్తన మార్చుకోకుండా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారినీ క్షమించేది లేదని హెచ్చరించారు. అనుమానితుల కదలికలను పోలీస్ శాఖ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందని, జాగ్రత్తగా ఉండాలని ఎస్సై అన్నారు.రౌడీ షీటర్లు క్రమం తప్పకుండా పోలీస్ స్టేషన్‌కి వచ్చి సంతకాలు చేసి వెళ్ళాలని సూచించారు.

## పొదిలిలో ఇఫ్తార్‌లో పాల్గొన్న అన్నా రాంబాబు



**పొదిలి, పెన్ పవర్, మార్చి 25 :** పొదిలిలో జరిగిన ఒక ఇఫ్తార్ విందులో మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు పొదిలి పట్టణ శివారులోని షాఫ్స్‌బిఉలూమ్-కాలేజీ లో రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా కళాశాల యాజమాన్యం మంగళవారం రాత్రి ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల అధినేతలైన షంషీర్ అలీ బేగ్, ఉస్మాన్ బేగ్, జాఫర్ బేగ్‌లను అభినందించారు ఉపవాస ప్రార్థనలు ఫలించి అందరికీ మంచి జరగాలని రాంబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, వివేకానంద కళాశాల అధినేతలు వై.వెంకటేశ్వరరావు, కె.వి.రమణారెడ్డి, హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కరిముల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో సమగ్ర అభివృద్ధి సాధ్యం



**కొమరోలు పెన్ పవర్ మార్చి 25 :** మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితో సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు అని కొమరోలు ఎంపీపీ కామూరి అమూల్య పేర్కొన్నారు. కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి అధ్యక్షతన జరిగింది .ఆ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య తాసిల్దార్ భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంగా కృషి చేయాలని, తద్వారా మండలం అన్ని శాఖలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు .ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, వ్యవసాయం, విద్యుత్ ,పక్కా గృహాలు, విద్య ,వైద్యం తదితర అన్ని రంగాల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆమె కోరారు. అధికారులకు ప్రజాప్రతినిధులు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో కొమరోలు మండల విస్తరణ అధికారి కొమరోలు గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి బ్రహ్మయ్య మాట్లాడుతుండగా ,కొమరోలు ఎంపీటీసీలు షేక్ సుభాని ,షేక్ మౌలాలి జోక్యం చేసుకుంటూ, కొమరోలు గ్రామపంచాయతీ గత నాలుగు సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు నోచుకోలేదని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పరిపాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. మురుగునీటి కాలువలు మురుగుతో నిండి దుర్వాసన వెదజల్లుతూ, ప్రజలు దోమల బెడదతో అల్లాడుతున్నప్పటికీ సర్పంచ్‌తో పాటు అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా కొమరోలు గ్రామపంచాయతీలో జరిగిన ఒక చిన్న అభివృద్ధి నైనా చెప్పగలరా? అంటూ వారు ప్రశ్నించారు. గత నాలుగు సంవత్సరాలుగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో ప్రజా సమస్యలను వివరిస్తూ వాటిని పరిష్కరించాలంటూ మాట్లాడుతున్నప్పటికీ ఎలాంటి స్పందన ,పురోగతి కనిపించడం లేదని వారు విమర్శించారు. తమపై ఆశలు పెంచుకొని తమను ఎంపీటీసీలుగా గెలిపించిన ప్రజలకు ఎలాంటి సమాధానం చెప్పాలో తమకు అర్థం కావటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరో సంవత్సరంలో తమ పదవీకాలం ముగిసిపోతుందని అయితే ఐదు సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులుగా పనిచేసిన తాము తమకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఏమి న్యాయం చేసాము అంటూ ఆత్మ పరిశీలన చేసుకోవలసి వస్తున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్యశాఖ పై కొమరోలు పిహెచ్సి వైద్యాధికారి చైతన్య దీపక్ మాట్లాడుతూ, కొమరోలు పిహెచ్సిలో అన్ని రకాల వ్యాధులకు అవసరమైన మందులు ఉన్నాయని , సిబ్బంది కూడా తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారని, రోజుకు మూడు పర్యాయాలు ఫేస్ యాప్ ద్వారా హాజరు వేసుకుంటూ ఉన్నారని పేర్కొన్నారు .3 లేట్ మార్కులకు ఒక సీ ఎల్ కట్ అవుతుందని, అంతేకాక సిబ్బంది శాలరీలో కూడా కొంత కట్ అవుతుందని, అందువల్ల సిబ్బంది సమయపాలన పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఏడాది ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని వల్ల ప్రజలు అత్యవసర పరిస్థితులలో తప్ప ఇల్లు దాటి బయటికి వెళ్ళవద్దని, సాధ్యమైనంత వరకు నీడలోనే ఉండాలని ,వడగడుపుల ప్రభావంతో వడదెబ్బకు గురై, వాంతులు, విరోచనాలు, జ్వరం లాంటి సంభవిస్తే వెంటనే సమీప విలేజ్ హెల్త్ సెంటర్లకు వెళ్లి సేవలు పొందాలని ,అంతేగాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని విలేజ్ క్లినిక్ లలో బీపీ షుగర్ పరీక్ష యంత్రాలు తోపాటు అన్ని రకాల వ్యాధులకు మందులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిబిఎస్ అంటువ్యాధి కాదని, కేవలం నరాల బలహీనత ఇతర దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి మాత్రమే ఆ వ్యాధి సంభవిస్తుందని అయితే అలసందపల్లిలో వెలుగు చూసిన ఆ వ్యాధి ఆ తర్వాత ఎక్కడ కూడా కనిపించలేదని, అందువలన ప్రజలు ఎలాంటి భయాందోళన గురి కావద్దని తెలిపారు. విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు మాట్లాడుతూ, కొమరోలు పట్టణంలో లోవోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే రెండు అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామని, మరో రెండు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కొమరోలు పశుసంవర్ధక శాఖ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ కొమరోలు పశువైద్యశాల పరిధిలో ఇప్పటివరకు 28 ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి గాలి కుంటు వ్యాధి, గర్భకోశ వ్యాధులకు ఇతర వ్యాధులకు అవసరమైన వ్యాక్సినేషన్ చేసి సాధారణ జబ్బులతో బాధపడుతున్న పశువులకు మందులు వేసామని పేర్కొన్నారు. ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహించాలని అందుకు నిర్లక్ష్యంలో వహిస్తున్న అధికారులు సిబ్బందిపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకుంటుందని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా స్థాయిలో జరిగే సమస్యల పరిష్కారానికి తాము ఉన్నతాధికారులకు శాఖల వారీగా నివేదిక సమర్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు
## పోషణ బి-పడాయి బి పై శిక్షణా కార్యక్రమం



**పొన్నలూరు, పెన్ పవర్, మార్చి 25 :** మండలంలోని ముండ్లమూరి వారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన పోస్టల్ బి-పడాయి బి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సున్నా నుండి మూడు సంవత్సరాల పిల్లలలో వారి యొక్క అభివృద్ధి మైలురాయలను గమనించడానికి నవ చేతన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, నూతన విద్యా విధానం 2020 సంవత్సరం పాఠ్య ప్రణాళికలో నాణ్యమైనటువంటి విద్యను అందించడంలో భాగంగా నవచేతన కార్యక్రమం అనేది పిల్లల అభివృద్ధి మైలురాళ్లను గమనించి ప్రతినెల నిర్వహించే కార్యక్రమాలలో పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడి కార్యకర్తలు పిల్లల గురించి తగిన శ్రద్ధ తీసుకోవాలని తెలియజేశారు. ఆదర్శ శీల కార్యక్రమం ద్వారా మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలలో ఉన్నటువంటి దివ్యాంగులను ప్రోటోకాల్ పాటించి ఈ వయసు పిల్లలను అంగన్వాడీ కేంద్రంలోని ప్రీస్కూల్ కార్యక్రమాల ద్వారా నాణ్యత సమగ్ర తోడ్పడేటట్లు ఐదు రకాల అభివృద్ధి కార్యక్రమాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటవీ భూములలో గిరిజనులుకు సాగుబడి హక్కుపై
## అటవీశాఖ ఆధ్వర్యంలో సమావేశం



**ఉలవపాడు, పెన్ పవర్, మార్చి 25 :** మండలంలోని వీరేపల్లి గ్రామ సచివాలయం నందు అటవీ భూములపై గిరిజనులుకు సాగుబడి హక్కు కలిగించుటకు అటవీశాఖ ఐటీడీఏ ఎస్టీ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల విన్నపాలను, వారు భూమి మీద సాగుబడి విధానాన్ని ఎప్పటినుంచి చేసుకుంటున్నారు. ఏమేమి పంటలేస్తారని ఆరా తీశారు. 2005 గిరిజన చట్టానికి ముందు నుంచే సాగుబడి చేస్తున్నారా! గిరిజన చట్టం వచ్చిన తర్వాత వేస్తున్నారని వివరాలు స్వీకరించి వారిచ్చిన సమాచారం మేరకు సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చి గిరిజనులని సాధ్యమైనంత వరకు చట్టం ప్రకారం న్యాయం చేయగలమని ప్రజలకు అధికారులు హామీ ఇచ్చారు. ఈసమావేశంలో అటవీ శాఖ అధికారులు, ఐటీడీఏ అధికారులు, ఎస్టీ కార్పొరేషన్ అధికారులు, మండల అధికారులు, గిరిజన సంఘ నాయకులు, వనసంరక్షసమితి కమిటీ సభ్యులు, సాగుబడి చేసుకుంటున్న గిరిజన (యానాది) కుటుంబాలు అదేవిధంగా గ్రామానికి సంబంధించిన ప్రజాప్రతితులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెడ్పీ సీఈఓ

**కొనకనమిట్ల, పెన్ పవర్, మార్చి 25 :** కొనకనమిట్ల మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి మంగళవారం అకస్మిక తనిఖీ చేశారు.ముందుగా మండల కార్యాలయాన్ని సందర్శించిన సిఈఓ చిరంజీవికి కార్యాలయం సిబ్బంది బొకే అందచేసి,శాలువా కప్పి సన్మానించారు. అనంతరం సిఈఓ రికార్డులు పరిశీలించి ప్రభుత్వ నిధుల వివరాలను ఎంపిడిఓ ఈశ్వరమ్మనీ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ సర్వేల గురించి అడిగి తెలుసుకునీ సర్వేలను త్వరితగతిన పూర్తి పూర్తి చెయ్యాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఈశ్వరమ్మ, ఈఓ పీఆర్డి శ్రీదేవి,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరా సహాయంతో నాటుసారా స్థావరాలపై దాడులు





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 25 :** గిద్దలూరు మండలం గిద్దలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేములపాడు పంచాయతీలో వేములపాడు గ్రామం సమీపంలో కొండల్లో మంగళవారం గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ డ్రోన్ కెమెరా సహాయముతో నాటు సారా తయారు చేసే ప్రదేశాన్ని కనుక్కొని నాటు సారాకు తయారుగా ఉంచిన బెల్లం ఊటను సుమారు 300 లీటర్ల ధ్వంసం చేశారు . మొదటి సారిగా డ్రోన్ కెమెరా వినియోగించి అటవీ ప్రాంతం, కొండ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి నాటుసారా భట్టీలను గుర్తించి ధ్వంసం చేసి ప్రక్రియకు శ్రీకారం చుట్టామని సిఐ సురేష్ తెలిపారు. ఇక నాటుసారా తయారీ దారుల భరతం పడతామని తెలిపారు. మంగళవారం వేముల పాడు చిట్టడవి ,కొండప్రాంతంలో కొందరు నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన 300 లీటర్ల బెల్లంఊట డ్రమ్ముల్లో నిలువఉంచిన ప్రాంతాన్ని డ్రోన్ కెమెరా సహాయంతో గుర్తించి ధ్వసం చేశామన్నారు. ఎంతటి అటవీలో నైనా డ్రోన్ కెమెరాను వినియోగించి సారా భట్టీలను గుర్తించగలమన్నారు. ఈ నిఘా నేత్రం నుండిఎవ్వరుతప్పించుకోలేరని సీఐ సురేష్ తెలిపారు. నాటు తయారు చేయటం ఇక మానాలని సీఐ హితవు పలికారు. దీనిజోలికెళ్లి కేసుల్లో ఇరుక్కుని ఇబ్బందులు పడవద్దని సూచించారు.

